క్లుప్తంగా

24 ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

దేవరకొండ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అంగన్‌వాడీలకు తక్షణమే రూ.18వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కుంచం రాము శనివారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆపార్టీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత్తంరెడ్డిలు రాము మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట మిర్యాలగూడ పట్టణ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, కౌన్సిలర్ చిలుకూరి శ్యామ్, మండల పార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి, నాయకులు చలమల్ల సీతారాంరెడ్డి, పెదమాం భరత్, వెంకన్న, మట్టయ్య, ప్రసాద్, లవయ్య, మహేష్, ఉపేందర్, నరేష్, మధు,కల్యాణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) లావూరి బాలునాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుపట్టికలను, రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని సూచించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు లక్ష్మీలు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హాలియా : స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమ దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, దేపావత్ ప్రసాద్‌నాయక్, మేనేజర్ అబ్దుల్ రషీద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేతాజీ పోరాటాల స్ఫూర్తితో ఏర్పాటైన ఈ పార్టీ నాటి నుంచి నేటి వరకు ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ జలీల్, చెన్నబోయిన నర్సమ్మ, ఇంగారి పద్మ, మంజుల, సైదమ్మ, నాగమణి, కూరంపాటి మహేష్, ప్రసాద్, కిషన్‌లాల్, నసీర్, సమీర్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఏఎమ్మార్పీ గృహాలు

- నిర్వహణకు నిధుల కొరత
- ఖాళీ చేసి వెళ్లిపోతున్న ఉద్యోగులు
- పిచ్చిమొక్కలు, కంకర తేలిన రోడ్లతో కాలనీ





గుర్రంపోడులో శిథిలమైన ఏఎమ్మార్పీ కాలనీ గృహాలు

గుర్రంపోడు: మండల కేంద్రంలోని ఏఎమ్మార్పీ కాలనీలోని గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అందమైన పూల మొక్కల పార్క్, పలు కార్యాలయాలు, అధికారులకు గెస్ట్‌హౌస్‌లు ఇలా 18 ఎకరాల్లో 1985లో 105 నివాస క్వార్టర్లు, విశాలమైన రోడ్లు, జన సందడింతో కిటకిటలాడే ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా ఉండేంది. ప్రాజెక్ట్ పూర్తికావడంతో దశల వారీగా ఉద్యోగుల సంఖ్య తగ్గింపుతో క్వార్టర్లు చాలా వరకు ఖాళీ కాగా ప్రస్తుతం నిధులు లేక నిర్వహణ లోపాలతో క్వార్టర్లు సగానికిపైగా కూలిపోయి, మిగిలినవి శిథిలావస్థలో ఉన్నాయి. ఇటీవల ఆర్‌అండ్‌బీ శాఖ అధికారుల నివేదిక ప్రకారం మరింత ప్రమాదకరంగా మారేలా ఉన్న క్వార్టర్ల నుంచి సిబ్బందిని ఖాళీ చేయించి క్వార్టర్లను కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. కిరాయి తక్కువగా ఉండటంతో గతేడాది వరకు 30పైగా ప్రైవేట్ వ్యక్తులు కార్టర్లలో నివాసం ఉండేవారు. కానీ ఏఎమ్మార్పీ కాలనీ నిర్వహణకు పైసా నిధులను కూడా ప్రభుత్వం ఇవ్వకపోవడంతో తరచూ మంచి నీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో పది మంది వరకు మిగిలారు. వీరితోపాటు కార్యాలయ ఉద్యోగులు ఉంటున్న మూడు క్వార్టర్లను ఖాళీ చేయాలని ఏఎమ్మార్పీ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేశారు. డివిజన్ కార్యాలయ పరిధిలో 25 మంది ఉద్యోగులు పనిచేస్తున్నా చాలా వరకు క్వార్టర్లను ఖాళీ చేసి వెళ్లిపోయారు.

అధ్వాన్నంగా డివిజన్ కార్యాలయం

ఏఎమ్మార్పీ ఆయకట్టుతోపాటు, కుంటలు, చెరువుల ఆయకట్టులను పర్యవేక్షించే ఏఎమ్మార్పీ డివిజన్–5 కార్యాలయం కూడ శిథిలావస్థకు చేరుకుంది. రేకుల షెడ్‌తో నిర్మించిన ఈ కార్యాలయంలో కిటికీలు, తలుపులు ధ్వంసమై పాములు, తేళ్లు చేరి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. పక్కనే పార్క్ ఆనవాళ్లు లేకుండా ఉండగా మరో గెస్ట్‌హౌస్ భవనం శిథిలమైంది. సబ్ డివిజన్ కార్యాలయం కూడా కాలం చెల్లిన క్వార్టర్లలోనే ఉంది.

ప్రతిపాదన దశలోనే నూతన భవనాలు

నీటిపారుదల శాఖ గుర్రంపోడు డివిజన్ పరిధిలో 50మంది వరకు ఉద్యోగులు, అధికారులు పనిచేస్తున్నారు. ఇటీవల లష్కర్ పోస్టులు 57 మంజూరు కావడంతో వీరి సంఖ్య మరింతగా పెరగనుంది. క్యాంపు క్వార్టర్లు శిథిలం కావడంతో వీరంతా నల్లగొండ, హైదరాబాద్ నుంచి రోజూ వచ్చిపోతున్నారు. గతంలో ఇక్కడ ఈఈగా పనిచేసిన శ్యామ్ ప్రసాద్‌రెడ్డి క్వార్టర్లను తొలగించి ఉద్యోగుల నివాసాలకు అపార్ట్‌మెంట్‌లు కట్టాలని ప్రతిపాదించినా అమలుకు నోచుకోలేదు. నీటి విడుదల సమయంలో అత్యవసరంగా కాల్వలకు గండ్లు పడి ప్రమాదాలు జరిగేలా ఉన్నందున ఉద్యోగులు స్థానికంగా ఉండాలనే నిబంధనతో క్వార్టర్ల నిర్మాణాలు అవసరం ఉందని ప్రతిపాదనలు పంపారు.

ఏఎమ్మార్పీ ఖాళీ స్థలంపై కన్ను

ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీ చుట్టూ ప్రహరీగాని, కంచెగాని లేకపోవడంతో ఖాళీ స్థలాల ఆక్రమణలకు గురవుతున్నాయి. మండలకేంద్రం నడిబొడ్డున ఉన్న ఈ క్యాంపు కాలనీ స్థలాలను ఆక్రమణలకు గురికాకుండా కాపాడుకోవడం అధికారులకు సమస్యగా మారింది. ఇప్పటికే ప్రభుత్వ శాఖల భవననిర్మాణాలకు స్థలాల కేటాయించపు జరుగుతున్నా, ప్రైవేట్ అవసరాలకు శ ఖాళీ స్థలం కేటాయింపు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో జిల్లా అధికార యంత్రాంగం పునరావసం క్రింద ఒకరికి గహనిర్మాణ అవసరాలకు జరిగిన ఖాళీ స్థలం కేటాయింపు రాష్ట్ర స్థాయిలో నీటిపారుదల ఉన్నతాధికారులు అనుమంతించకపోవడంతో నిలిచిపోయింది.

క్వార్టర్లను కూల్చివేసి ప్రహరీ నిర్మిస్తాం



ఏఎమ్మార్పీ క్యాంపు కాలనీలో నూతన క్వార్టర్ల నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు నివేదించాం. కానీ నిధులు మంజూరు మాత్రం జరగడం లేదు. ప్రస్తుతానికి క్యాంపు ఆవరణలోనే ఈఈ కార్యాయం మినహా అన్ని క్వారట్లు కూల్చివేసినట్లు తెలిపారు. ప్రస్తుతానికి క్యాంపులో ఈఈ కార్యాలయం మినహా అన్ని క్వార్టర్లు కూల్చివేసి చెట్లు నాటడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. 18 ఎకరాల క్యాంపు కాలనీ చుట్టూ పటిష్టమైన ప్రహరి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నాం.

– ఆనందరావు, డీఈఈ

మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పెద్దవూర : హరితహారంలో మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో హరితహారంపై పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లోని 26నర్సరీలు ఉన్నట్లు, వానిలో నర్సరీకి ఐదు వేల మొక్కల చొప్పున మండలవ్యాప్తంగా 1.30 లక్షల మొక్కలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మండలానికి 109 మొక్కలు నాటే ప్రదేశాలు లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటివరకు 95పూర్తి చేసినట్లు మిగిలిన 14త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మండలానికి 61,620 మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఓ యాట వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ధాకునాయక్, విజయ్‌కుమార్, సాదిక్, రవీందర్ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చందంపేట లో..

మిర్యాలగూడ : సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణమాఫీ ప్రకటించడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీని చేస్తామని అందుకు రూ.31వేల కోట్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వమన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తల కొప్పుల సైదులు, సలీం, ఆరిఫ్, బసవయ్యగౌడ్, బక్కారెడ్డి, వెంకటేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చాంద్‌పాషా, అజయ్, మల్సూర్ పాల్గొన్నారు.

చందంపేట : రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చందంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్యానాయక్, సాధిక్, భాస్కర్, తి రమేశ్ నాయక్, ఎంపీటీసీ మల్లయ్య, పాండునాయక్, తిరుపతిరెడ్డి, పెద్ద రాములు తదతరులు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడే పాఠశాలల నిర్వహణ



ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు

మిర్యాలగూడ : ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు గాదె రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు, డీఎస్పీ రాజశేఖర్‌రాజుకు, ఎంఈఓ బాలాజీనాయక్‌లకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పట్టణంలో 80 ప్రైవేట్ పాఠశాలల్లో 20వేల మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ సుమారు 5వేల మంది ఉపధ్యాయులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన విద్యార్థి సంఘాల నాయకులు ప్రైవేట్ పాఠశాలలకు వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. గుర్తింపు పొందిన పాఠశాలలుగా ఆర్టీ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల సమాచారాన్ని ఎవరికి ఇవ్వరాదని కోర్ట్ నుంచి ఆర్డర్ ఉందని, ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి ఆర్థిక సాయం పొందడం లేదు కావును తమకు సమాచార హక్కు చట్టం వర్తించదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఇష్టానుసారం మేరకే వారికి అనుకూలంగా ఫీజులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకవచం నాగరాజు, శ్రీనివాస్‌చారి, అహ్మద్, ఓరుగంటి శ్యామ్‌సుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్‌ఖాన్, సాయి శ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్, చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా



వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి

పెద్దవూర: మండల అభివృద్ధి, సమస్యలపై మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించాల్సిన సర్వ సభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. కాని పదకొండు మంది ఎంపీటీసీలకు పెద్దవూర, పులిచర్ల ఎంపీటీసీలు కేవలం ఇద్దరు మాత్రమే వచ్చారు. శనివారం నల్గొండలో జిల్లా సర్వ సభ్యసమావేశాన్ని ఏర్పాటు చేయడంతో ఎంపీపీ చెన్ను అనురాధ, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిలు అక్కడికి వెళ్లారు. దీంతో వీరు సైతం హాజరు కాలేదు. మండల సమస్యలపై చర్చించాల్సిన ఎంపీటీసీలు తమకు ఏదీ పట్టనట్లు వ్యవహరించటంతో అధికారులు హాజరైనా కోరం లేక వాయిదా వేశారు. మరలా ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలుపుతామని ఎంపీడీఓ తెలిపారు.

శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

దేవరకొండ : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ అన్నారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో బుక్‌స్టాల్స్ మాదిరిగా పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై సంబంధిత విద్యాశాఖ కొరడా ఝులిపించాలన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సత్యం, మహేష్, సురేష్, వేణు, తిరుపతి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను కోరారు. జీఓ నంబర్ 1 ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, టై, బెల్టులు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సమావేశంలో పిల్లి పరమేశ్, పందిరి హరికృష్ణ, కవాటి వెంకటేష్, కొర్ర భీమానాయక్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవి

దేవరకొండ : విద్యార్థులు, యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీకృష్ణ ఫార్మాసుటికల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆయన మాట్లాడారు. కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరయ్యారు .హైదరాబాద్‌లోని కంపెనీ ప్రొడక్షన్ విభాగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం డ్రైవ్ నిర్వహించినట్లు కంపెనీ అధికారులు తెలిపారు. అనంతరం హాజరైన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించారు.ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ సుబ్బారెడ్డి, వాణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కారం

మిర్యాలగూడ టౌన్ : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా, మురుగు కాల్వలు, పారిశుద్ధ్య వ్యవస్థ, వీధిలైట్లు తదితర సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలో ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్‌ఓ టి. కళ్యాణి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, జేఏఓ ధనుంజయ, డి కల్యాణి తదితరులు ఉన్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సుజాత శనివారం ఒక ప్రకటనలో కోరారు. అనుముల మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 24న సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారాని కృషి చేయనున్నట్లు తెలిపారు.

పెద్దవూర : ఈ నెల 24న నిర్వహించనున్న ప్రజావాణిని పెద్దవూర మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఉపేందర్ రెడ్డి శనివారం తెలిపారు. సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే అక్కడే సంబంధిత శాఖల అధికారులతో సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.

చెరువు భూముల పరిరక్షణకు దీక్ష

మిర్యాలగూడ : పట్టణంలోని పందిర్లపల్లి చెరువు శిఖం భూముల పరిరక్షణకు సోమవారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు, పందిర్లపల్లి చెరువు సొసైటీ సభ్యులు గోపనబోయిన వెంకన్న, గుండెల శ్రీనివాస్, పాడిచేటి నరేందర్‌లు తెలిపారు. శనివారం వారు పందిర్లపల్లి చెరువును పరిశీలించి మాట్లాడారు. సోమవారం నుంచి చెరువు బోటింగ్ వద్ద సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు స్పందించి చెరువుకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించేంతవరకు తమ దీక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.ఖాజా, అన్నపూరి శ్రీను, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

వరదకాల్వలో పూడిక తీయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : బంగారుగడ్డ, సీతారాంపురం మీదుగా వెళ్తున్న వరద కాల్వలో పూడిక తీయాలని కోరుతూ శనివారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌కు 33వ వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌చార్జ్ ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రధాన కాల్వలో పిచ్చిమొక్కలతోపాటు ఏపుగా పెరిగిన చెట్లను తొలగించకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

నిడమనూరు : ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూలై 7న వరంగల్‌లో నిర్వహించనున్న ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు. నిడమనూరులో శనివారం నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశం నిర్వహించారు. ఆత్మగౌరవ, అస్థిత్వ ఉద్యమాలకు బాటలు వేసిన ఉద్యమమే దండోరా అన్నారు. అన్ని గ్రామాల నుంచి నల్లషర్ట్, బ్లాక్ పాయింట్ డ్రెస్ కోడ్‌తో జులై 7న నిర్వహించే కవాతుకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడుపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు చిన్న, వెంకటయ్య, ఏడుకొండలు, నాగయ్య, వెంకట్, పుల్లయ్య పాల్గొన్నారు.

వసూళ్లకు పాల్పడితే ఉపేక్షించం

మిర్యాలగూడ : ఎన్‌ఎస్‌యూఐ పేరుతో కొందరు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారిని ఉపేక్షించేది లేదని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పేరుకు ఎవరూ భంగం కలిగించినా సహించమని, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం అలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రోమన్‌కుమార్, విజయ రామరాజు, గంగనా, చందు, శ్రీను, అరవింద్ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు



డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్ : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు అన్నారు. ఫెయిత్ బంజారా అనాథ ఆశ్రమం విద్యార్థులు శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ అనాథలు అనే విషయాన్ని మనస్సులోకి రానియకుండా బాగా చదివి ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల బాగోగులను నిర్వాహకులు హన్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ సుధాకర్, ఆశ్రమ నిర్వాహకులు అమృత, రమాబాయి, విద్యార్థులు వీణ, ఎలిజబెత్, చందన, సుదారాణి, మౌనిక, భానుప్రకాశ్ తదితరులున్నారు.

ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



జానారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆదర్శ రైతులు

త్రిపురారం : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియమించిన ఆదర్శ రైతులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగం యాదవ్ కోరారు. శనివారం త్రిపురారం మండల ఆదర్శ రైతు సంఘం సభ్యులతో కలిసి సాగర్‌లో మాజీ మంత్రి జానారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్రిపురారం మండల ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, వెంకట్రాం, ధనావత్ సుక్య, వెంకన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమ

హాలియా : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న హెల్పర్లు కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమ అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం హాలియా పట్టణంలో నిర్వహించిన అంగన్‌వాడీ హెల్పర్ల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి టీచర్లు కృషి చేయాలన్నారు. కేంద్రాల్లో పిల్లల నమోదు పెరిగేందుకు హెల్పర్ల పాత్ర కూడా ముఖ్యమన్నారు. కేంద్రాల్లో చిన్నారులకు అందించే ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌనీ సుధారాణి, ఎల్లమ్మ, సీడీపీఓ పద్మావతి, రమాదేవి, ఏపీఎం కళావతి, పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం



నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీలతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా, కలెక్టర్, ఎస్పీ తదితరులు



ఎంపీపీలతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా, జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు



సమావేశంలో ఆలింగనం చేసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా



జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులును సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా



భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి